



మూడాగుడి (స్కాట్‌లండ్) చిత్రం—జి. వి. పూర్ణచంద్ (విజయవాడ—2)

నాలుగు దిక్కులా మబ్బులు కమ్ముకున్నాయి. ఈదురుగాలి క్షణం క్షణం ఎక్కువౌతూంది. పగలు గడవకుండానే చీకటి వచ్చింది.

చెప్పకుండానే తెలుస్తోంది పెను తుఫాను రాబోతూంది అని.

తుఫాను వచ్చినా, ప్రళయం వచ్చినా దైవకార్యం ఆగడానికి వీలులేదుగా! అందుకనే అంత గాలిలోను, వానలోను గుళ్ళోకి బయలుదేరాడు పూజారి లక్ష్మయ్య. ఇల్లు గుడి ఆవరణలోనే ఉంది. పట్టుమని పాతిక గజాల దూరం ఉండదు. చీకట్లో, ఎదురుగాలిలో ఈ రవ్వంత దూరం నడవడ ని కి పదిసార్లు దైవాన్ని తలుచుకోవలసి వస్తోంది. ఆ నాటి దారుఢ్యం లేదు. ఆ ధైర్యం లేదు. ఇప్పుడు అడుగడుగునా ఆయాసమే. క్షణం క్షణం అనుమానమే.

గుడికి పెడగా ఉన్న ఊళ్ళోంచి ఇప్పుడిప్పుడే మిణుకు మిణుకుమని దీపాలు వెలుగుతున్నాయి.

గాయపడ్డ ఏనుగు లాగా తుఫానుగాలి ఫీంకరిస్తోంది.

అలవాటుగా "రామా! కోదండరామా!" అంటూ కోనేరు దగ్గరకు వచ్చాడు. కుంభవృష్టి వల్ల నీళ్ళు నేలబారుకు వచ్చేశాయి. మెట్లు మునిగిపోయాయి. అక్కడే నిలబడి స్నానం చేశాడు.

వాన అంతకంతకు మరీ ఎక్కువ అవుతూంది. సముద్రం మీద నుంచి మరీ నల్లటి మబ్బులు వస్తున్నాయి.

పెద్ద పెట్టున హోరు పెట్టుకుంటూ గాలికెరటం తన దారికి అడ్డం వచ్చిన వాటిని ఛిన్నాభిన్నం చేస్తూ గుడి మీదుగా దూసుకుపోయింది.

ధ్వజస్తంభం ముప్పై ఆరు గంటలు ఒక్కసారి గల్లుమన్నాయి. ఆ శబ్దం విని లక్ష్మయ్య గుండె ఝల్లుమన్నది.

అలాగే పడుతూ లేస్తూ, పరుగెత్తుకుంటూ ధ్వజస్తంభం దగ్గరకు వెళ్ళాడు. ఇంతకాలం చెక్కుచెదరకుండా ఉన్న ధ్వజస్తంభం గాలిలో కదులుతున్నట్టు అనిపించింది. స్తంభం పునాది దగ్గర కట్టిన ఆంజనేయస్వామి గుడి గోడ బీటలు వారింది.

కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపు. గుడి అంతా ఒక్కసారి కళ్ళకు కట్టింది.

అంతలోనే వెయ్యి అమావాస్యల చీకటి.

ఇంకొక గాలికెరటం.

భక్తితో పరవశించిన భక్తు లెవరో కొడుతున్నట్టుగా ఆలయంలో గంట ఠాఠంటూ అదే మోగుతూంది.

వ్యవధి లేకుండా మెరుపుల వరద! మెరుపుల వెలుగుతో తరతరాల గాథ. వెలుగుల వెల్లువలో శిథిల శిలలు! పడిపోయిన ప్రాకారాలు! బీటలు వారిన బురుజులు. వైభవం తగ్గిన గోపురాలు. ఇత్తడి బయట పడిన ధ్వజ స్తంభం. ఇవి మెరుపులు చెప్పిన కథలు.

తడిసి ముద్దై ఆలయంలో అడుగు పెట్టాడు. ఆరకుండా తడిసోడిగా ఉన్న మడిబట్టలు కట్టుకుని గర్భగుడిలోకి వెళ్ళాడు.

ఈ సీమలోని వారిని తరింపచెయ్యడానికి ఎన్నో శతాబ్దాల క్రితం ఈ గిద్ద మీద అవతరించిన దశరథరాముడు ఈ ప్రకృతి వైపరీత్యాన్ని నిశ్చలంగా తిలకిస్తున్నాడు.

ఇన్నాళ్ళుగా నిశ్చలంగా వెలుగుతున్న జ్యోతి ఈ నాడు ఎందుకనో రెపరెపలాడుతూంది.

అలవాటుగా అర్చన చేస్తున్నా, మనస్సు ఈ నాడు దైవం మీద నిలవడం లేదు.

తెరిచిన ద్వారం గుండా వాయుదేవుడు గర్భగుడిలోకి వచ్చాడు.

"నీ తనయుడు కొలువుతీరిన దైవాన్ని చూడడానికి వచ్చావా, స్వామీ?" అంటూ లక్ష్మయ్య అడిగాడు.

సమాధానం 'హో'అని వాయుదేవుడు హోరు పెట్టాడు.

అనాదిగా ఆలయంలో వెలుగుతున్న జ్యోతి గప్పున కొండెక్కింది.

పూజారి లక్ష్మయ్య కళ్ళలో వెయ్యి మంది రావణాసురులు ఓడిజారు.

గాలి తగ్గింది.

వాన హెచ్చింది.

అంతులేని భయం కలిగింది.

ఇది యుగాంతమా? అని అనుమానం కలిగింది.

ఎన్నో తరాల క్రితం వినిపించిన పాట మళ్ళీ వినిపించింది.


"తడిసిపోతున్నానురా, రామయ్యా!"

చీకట్లో తడుముకుంటూ వచ్చాడు. ఎన్నడూ చెయ్యని పని — అసురసంధ్యలో గుడి సింహద్వారం మూసివేశాడు.

ఈ ఘటన జరగడంతోనే వాన పెరిగింది. గాలి పెరిగింది. భయం అంతకన్నా పెరిగింది. వణికే చేతులతో దీపారాధన చేశాడు. పూజ చేసి హారతి ఇస్తూ ఇస్తూ ఆగిపోయాడు.

విగ్రహాలన్నీ తడిసిపోతున్నాయి. కాలం తెచ్చిన పగుళ్ళ లోంచి, పరిచెయ్యలేని

# ధ్వజస్తంభం



-మల్లాది సూరిబాబు

దీపాల మంచి స్వచ్ఛత ప్రసాదంలోని ప్రవాహంగా వాన కురుస్తూ ఉంటే, స్వామివారు కనబడలేక, ఇంత కాలం ఈ తావునే నిలిచిన అలవాటుగా అక్కడే నిలబడిపోయి తడిసిపోతున్నారు.

ఆ దృశ్యం చూడలేక భక్తకయ్య "అయ్యో రామా, మన రామయ్య తడిసి పోతున్నాడు" అని ఆక్రోశించాడు.

అయ్యగారి పూర్వీకులకి ఎన్నో తరాల క్రితం వినిపించిన మాట మళ్ళీ ఈ నాడు వినిపించింది.

'అయ్యో, రాముడెందుకింత తడిసిపోతున్నాడో' అన్న ఆవేదన కలిగింది. కాని, ఆ నాటి మారినా, దృశ్యం ఈ నాడు చెప్ప గలరా గాని?

ఆ నాడు — అంటే ఈ నాటికి ఎన్నో తరాల క్రితం—తానీషా వంశానికి మహాపురుషుడు రామయ్య ఇల్లు కట్టడానికి పునాదులు తీస్తూ ఉంటే, ఆరు స్థాపన చేయించడానికి వచ్చిన పూజారి వరదయ్య, ఎర్ర పువ్వులు తెచ్చిన సాహెబ్ 'సజాబత్‌ఖాన్' అన్నట్లు చరితార్థం చెయ్యడానికా కాబోలు కోదండరామస్వామి వారు అక్కడ వెలిశారు.

దైవం నిలిచిన చోటు వదిలి రామయ్య దూరంగా తరలిపోయాడు. దక్షిణ దిక్కున ఇల్లు వాకిలి ఏర్పాటు చేసుకున్నాడు. వెలసిన ఈ రామయ్యను మరిచిపోలేదు. ఆయన నిలిచిన చోటే చిన్న పందిరి వేశారు. చుట్టూ దడి కట్టారు. రెక్కాడితేగాని డొక్కాడని అక్కడి వ్యక్తులు అంతకన్నా చెయ్యలేకపోయారు.

భక్తి ఉన్నవాళ్ళు స్వామివారిని తమకు తోచినంతగా కొలుచుకునే వాళ్ళు. ఎండి ఫలమో అక్కడ వదిలి పెట్టి వెళ్ళేవారు. స్వామివారిని వెతుక్కుంటూ వచ్చిన వానరులు వాటిని ఆరగించి, 'రామార్పణం' అని అనుకునేవి.

వేలాదులు, వరదలు, తెల్లవారు కలిసి ఉమ్మడిగా రాజ్యం ఏలుతున్న ఆ పరగణాలో ఒక దుర్దినాన కలియుగం అంతమొందే ననిపించే తుఫాను వచ్చింది. జలప్రళయం వచ్చింది. ఇళ్ళు కూలి పోతున్నాయి. చెట్లు విరిగిపోతున్నాయి. పిల్లా జూపాని వెంటపెట్టుకుని ప్రాణాలు అరచేత పెట్టుకుని అంతా అలా ఒక చోట తల దాచుకున్నారు.

ఇంతలో వెయ్యి సూర్యుల వెలుగుని మెరుపు మెరిసింది. భువనాలు దద్దరిల్లే పిడుగు పడింది. ఇంత శబ్దాన్ని దాటు కుంటూ ఆయనకు జాలిగా వినిపించింది.

"తడిసిపోతున్నానురా, రామయ్యా!"

రామయ్య ఒక్క క్షణం ఆగలేదు. విస్తారి మాటా లెక్క చెయ్యలేదు.

"వస్తున్నాను, రామా!" అంటూ ముందుకు దూకాడు. ఆ ప్రళయం సమయంలో ఆ వాగులు, వరదలు దాటుకుంటూ అక్కడికి వచ్చి ఎలా చేరాడో? దేవుని వాడికే తెలుసు; వెళ్ళిన ఆయనకే తెలుసు.

సీతారాముల విగ్రహాలు తడిసి పోతున్నాయి. వైన పందిరి లేదు. చుట్టూ కట్టిన దడి లేదు.

ఆ మహారాజుబిడ్డ ఒంటరిగా, నిస్సహాయుడుగా తడిసిపోతున్నాడు. ఇదంతా ఆ అర్ధరాత్రి మంచి మాట వచ్చింది. ఆ దివ్యవాణి తన ఒక్కడికే వినిపించింది.

"తడిసిపోతున్నానురా, రామయ్యా!" ఆ మాట వినగానే రామయ్యకు అవాళ మంత దుఃఖం పెల్లుబికి వచ్చింది.

"నే ఉండగా నీ కేం భయం లేదయ్యా. నీ మీద చుక్క వాన పడ నివ్వను" అంటూ ఆ విగ్రహాలను తన కౌగిలిలో బంధించివేసి వాన పడకుండా అలాగే నిలబడిపోయాడు.

పెనుతుఫాను ఉరుమూ వానా తుడిచి పెట్టుకుని పోయింది. ఇంకా ఆయువున్న మిగిలినవాళ్ళు రామయ్యను వెదుక్కుంటూ వస్తే వాళ్ళకు కనిపించిం దేమిటి? రామయ్య ఒడిలో రాములవా రున్నారు. ఇంత ప్రళయం వచ్చినా వారి చిరునవ్వు వాడలేదు. సిగపువ్వు వాడలేదు. వెలుగు వచ్చిన క్షణం రామయ్య కన్ను తెరిచి "కోదండరామా! కళ్యాణరామా!" అంటూ పరవశించిపోయాడు.

"ఈ క్షణం నుంచి మా ఇలవేల్పు. ఇల్లు లేనివాడు కాపడానికి వీలు లేదు. ఆయనకు ఆలయనిర్మాణం జరగవలసిందే" అని అన్నాడు.

అంతా ఔనన్నారు.

ఆ ఆశ చక్కటిదే. ఆ కోరిక మంచిదే. భక్తుల మనస్సులో కొండంత భక్తి ఉంది కాని, సిరిసంపద తుఫాను పాలయింది.


తనను కొలిచే వారి మనస్సు దిస్సాని చూడలేని తన పని తానే నెరవేర్చాడు. భక్తుల కోరిక తీర్చాడు. అదికూడా ఒక వైపరీత్యంగానే జరిగింది.

తెల్లవారికి ఆ సీమను గుత్తకు ఇచ్చిన ముల్కీనవాబుకి, హాకీములకు అర్థంకాని దుగ్మత వచ్చింది.

సమస్త పరీక్షలు చేశారు. మూడు మండలాలు తమకు తెలిసిన వైద్యాలు చేశారు. ఆ తరవాత పెదవి విరిచారు. రోగలక్షణం తమకు స్పష్టం కావడం లేదని, మందుమాకులకు లొంగడం లేదని, ఇక దైవసన్నిధిలో దివ్య ఔషధమని 'తల వంచుకుని అస్పష్టంగా మనవి చేశారు.

నిత్యత్వంతో ఆ గుండెలు తీసిన మొనగాడికి కూడా గుండె గుబేలుమన్నది. అనుక్షణం "అల్లా!... బిస్మిల్లా! !" అని అనుకోవడం మొదలు పెట్టాడు.

నిత్యం కోవెలలో పువ్వుల దండలు ఇచ్చే సజాబత్‌ఖాన్ మాట వరుసగా



మనని చేసాడు—పూజారి వరదయ్య హకీముల కళ్ళు ఉన్నాడని!

వరదయ్యకు వెంటనే ఆహ్వానం వెళ్ళింది. వరదయ్య వచ్చి ఆయనను చూసి పెద్ద పెట్టున నవ్వాడు. "మండలం పాటు నా మాట వినండి. తరవాత మీ మాట నేను వింటాను" అని అన్నాడు.

"హకీముల మాట మేము ఎప్పుడూ వింటాం" అని సుల్తానువారు బదులు చెప్పారు.

"నలభై రోజులు ప్రదోష కాలంలో పానకాలశ్రీ కోదండరాముడి దగ్గరకు రండి. కొనఘసేవ రోజూ అక్కడ జరుగుతుంది."

అంత విని ఆజ్ఞాపించే ఆ సుల్తాను వారు ఈ వైద్య నారాయణుడితో "చిత్తం అను ఆజ్ఞ" అని అన్నారు. ఆ మాట ప్రకారమే రోజూ నియమం తప్పకుండా మందు పుచ్చుకునే వారు.

మొదటి రోజుల్లో కాఫిర్లు పూజించే ఈ విగ్రహాల వంక చూసేవారు కాదు. కొన్ని రోజుల తరవాత ఆయన సమక్షంలో క్షణకాలం కూర్చోవడం మొదలు పెట్టారు. రెండు పక్షాలు గడిచేసరికి స్వామివారిముందుకూర్చొన్న అనుయాయులతో ఇష్టాగోష్ఠి జరపడం దాకా వచ్చింది. మండలం గడిచింది. ఆయన మామూలు మనిషి అయాడు.

ఈ వింత చూసి కవిరాజులు, హకీములు అడిగారు వరదయ్యని ఇంతకాలం సుల్తాన్‌గారు సేవించిన ఔషధం పేరు ఏమిటని?

వరదయ్య పెద్ద పెట్టున నవ్వాడు. "రామనామం" అని సమాధానం చెప్పాడు.

అనుపానం?

పూజాతీర్థం!

చిలవలు పలవలుగా ఈ కథ ఆ నగరానా అంతా తెలిసింది. అద్భుతాలు చేసే ఈ హిందూ దైవాన్ని చూడడానికి వలందులు, పఠానులు, తెల్లవారు కలిసి కట్టుగా వచ్చారు. వెయ్యి అనుమానాలతో, లక్ష ప్రశ్నలతో వచ్చారు. స్వామివారిని చూశారు. సమాధానం లభించినట్టుగా సంతృప్తిగా నిలబడ్డారు.

"మీ ఋణం ఎలా తీర్చుకోను?" అని సుల్తాన్ వరదయ్యని అడిగాడు. "రహీమ్‌తోబాటు నిత్యం రాముడినికూడా తలుచుకో. అంతకన్న మీ కేది అక్కర్లేదు" అని వరదయ్య అంటే, "తృణమో ఫలమో పుచ్చుకుని తీరవలసిందే!" అని ఒత్తిడి వచ్చింది.

"నీకు తోచిందేదో ఆ రాముడికి ఇయ్యవలసింది" అని వరదయ్య సలహా ఇచ్చాడు.

స్వామివారి నిత్యదీపారాధన, నైవేద్యం కింద రోజుకు రెండు వరహాలు ఆదాయం వచ్చే భూవసతి సుల్తాన్ వారు ఏర్పాటు చేశారు.

పలుగురు నాలుగు చేతులు వేశారు. అయినంతలో అందరికన్నా పెద్ద చెయ్యి రామయ్య వేశాడు. సకాలంలో స్వామివారి ఆలయం పూర్తి అయింది. రామకళ్యాణం చూడటానికి సుల్తాన్‌వారు తరలి రావడమే కాదు, తమ జనానానికూడా వెంటపెట్టుకుని వచ్చారు. కళ్యాణం వైభవంగా జరిగింది.

కాలం ముందుకు నడిచింది. వలందుల పరిపాలనలో గుడికి ప్రహారీగోడ ఏర్పడింది. అయ్యవారికి అలంకారాలు అమరినాయి.

పఠానుల కాలంలో ఈశాన్యపు దిక్కున కోనేరు వెలసింది. గుడి ఆవరణలోనే అర్చకులకి గృహనిర్మాణం జరిగింది. అతిథి అభ్యాగతులకి విడిది ఏర్పాటయింది.

పఠానులు వెళ్ళిపోయారు, తెల్లవారి ప్రాభవం వచ్చింది. గుడి, ప్రహారీ నాలుగు ద్వారాల మీదా నాలుగు గోపురాలు వెలిశాయి.

ధర్మకర్తల వంశం, కాలం కలిసి వచ్చి కోటికి పడగ ఎత్తింది. గుడి పెరిగింది. దవ్వంత దూరంగా ఊరు పెరిగింది. స్వామివారి కరుణ నాలుగు దిక్కులా తెలిసింది. దూరప్రాంతాలవారి చూపు ఈ ఊరిమీద నిలిచింది. ఈ దైవం పాదాల చెంత స్థిరపడి పోయింది.

స్వామివారి సేవకు వచ్చిన ఒక ఆస్తికుడు వేసిన ప్రశ్న:

"దేవళానికి ధ్వజస్తంభమేది?"

మళ్ళీ ఊరూ నాడూ ఏకమయింది. ధర్మకర్తలని ప్రశ్నించింది—"ధ్వజస్తంభ నిర్మాణం ఎప్పుడు?" అని.

ఆలోచన వచ్చింది. సంప్రదింపులు జరిగాయి. హృదయమంత ఎత్తున మనస్సు ఎగరలేకపోయింది.

భద్రాచలం అడవిలోని ఏకాండం చెక్కతో ముప్పై అడుగుల ధ్వజస్తంభం చేయించాలని భక్తులంతా నిర్ణయానికి వచ్చారు. కాని, దైవం నిశ్చయంతో


# మీ శరీరము గనుక సుందరమైనదైతే... దానిని మరుగు పరచకండి!



# డెపిల్

పరిమళ భరితమై రోమములను తొలగించే క్రీము

ఒక స్త్రీకి అన్నింటి కంటే సుంది సంపద ఆమె శరీరము. అనవసరమైన రోమాలతో ఆ అందానికి మచ్చ కలగనీయవద్దు. డెపిల్ క్రీముని వాడండి.
డెపిల్ క్రీము ఒక విశేషమైన ఫ్రెంచి ఫార్ములాని అనుసరించి తయారు చేయబడింది.
అందువలన ఇది ఒక అధిక ప్రభావముగల క్రీము. పరిశోధనవల్ల తేలిందేమంటే, డెపిల్ క్రీము అతి మన్నికమైన శరీరానికి గుడా ఉచితమైందని. డెపిల్ క్రీముతో రోమములను తొలగించటం చాలా సులభం. శరీరంలోని ఒక పూర్తి భాగం రోమాలని 10 నిముషాలలో శుభ్రపరచవచ్చును.
డెపిల్ క్రీముని నేడే ప్రయత్నించండి.

పియర్‌శైన్-పారిస్ వారి ఉత్పత్తి.
పియర్‌శైన్-పారిస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-400 028

JAISONS 433

కూడా కూడికలు, హెచ్చవేతలు వచ్చాయి. లాభనష్టాలు కన్నుల ముందుకనిపించాయి. భక్తిమీద మంచు తెర కప్పుకుంది.

చివరకు లెక్కలే గెలిచాయి. ఏదాంటిపే సరిపుచ్చుకుంది. ఏదైనా లెక్కే కదా! ఏమిటి భేదం? అంటూ తర్కించారు. డబ్బు మిగిలితే స్వామి వారికే కదా లాభం అని సమాధానపరుచుకున్నారు.

దీపావళి ముసురులో లంగరు తెగి, మెట్టు నెక్కి గిట్టుమన్న రాళ్ళకు తగిలి, పగిలి, సగం మునిగిపోయిన తెరచాప కొయ్య కారుచవకగా వస్తే అది స్వామి వారి ఆలయానికి ధ్వజస్తంభంగా రూపొందింది.

అనుకున్న దానికన్న ఎక్కువ విరాళాలు రావడం, ఆశించినదానికన్న తక్కువ ఖర్చు కావడంతో, మిగిలిపోయిన డబ్బుతో ఈశాన్య, తూర్పు ప్రాకారాలమీద బరువు నిలిపి కట్టు, దుకాణాలు కట్టారు. వీటిమీద వచ్చే ఆదాయంతో స్వామివారిని ఇంకా వైభవంగా "సేవించుకో" వచ్చునని సంబరపడ్డారు.

మాట కోసం రాజ్యాన్ని, రమణిని విడనాడిన కోదండరాముడికి ఈ వాలకం ఏమీ నచ్చలేదు. ఈ లాభనష్టాలంటే అసలే గిట్టలేదు. అందుకనే కాబోలు పొంగల్లు కనుదోయి కన్నీర అయింది.

ఆలయానికి తూర్పు మెరక అయింది. పడమట పల్లమైంది. ఈశాన్యం మూసుకునిపోయింది.

ఈ తీరూ తెన్నూ చూసి శ్రీమహాలక్ష్మి 'వెళ్ళి వస్తా'నంటూ బయలు దేరింది. ఆ రామయ్య తండ్రి చెప్పినా, ఆ సీతమ్మ తల్లి ప్రతిమాలినా, అలిగిన శ్రీదేవి ఎవ్వరి మాటా సరకుచెయ్యక రాత్రికి రాత్రి కనుమాకైంది.

పువ్వులసాహెబ్, పూజారి మరునాడే ధర్మకర్తతో మనవి చేశారు — స్వామివారి ముఖంలో ఆ నాడు మందహాసం కనిపించడం లేదని, సీతమ్మ తల్లి ముఖావంగా ఉందని.

ధర్మకర్త ఫకాలున నవ్వి, "ఈ పిల్లలు చేసే అల్లరి భరించలేక చిరాకున ఉన్నారేమో" నని సరిచెప్పబోయాడు. కాని, కాలచక్రంలో మార్పు వచ్చింది. వెలుగు పోయి చీకటి వచ్చింది. సుల్తానుల వంశం అంతరించడంతో, వారి సిరి సంపదలు తెల్లవారి కైవసం అయాయి.

మనిషి మాటకు విలువ తగ్గి, మనిషి రాసిన రాతకు విలువ పెరిగిన కాలంలో ఎవరో పూర్వీకులు ఇంకెవరో పూర్వీకులకు ఇచ్చిన మాటకు ఈ తరంలో విలువ ఏముంటుంది!

న్యాయాధిపతులు అడిగారు — "పత్రమేది, శాసనమేది? సాక్ష్యమేది? సంతకమేది!" అని.

అందరి రామదాసుల కథ ఒకటే! చెరసాల పాలు కాలేదు కాని, బ్రతుకు బజారున పడింది.

కాలం కలిసిరాకపోయేసరికి ప్రజలకుకూడా దైవం మీద చిన్నచూపే! ఉత్సవాలు, ఊరేగింపులు, కళ్యాణాలు, మొక్కుబడులు అన్నీ ఈ తరం వారికి పాతకాటి కథలయ్యాయి.

ఆ ఆలయానికి, దానిని నమ్ముకున్న వారికి గ్రహణం పట్టింది.

ధ్వజస్తంభాన్ని ఇంతకాలం అంటిపెట్టుకున్న కుబేరుడు అలకాపురి వెళ్ళిపోయాడు. సీతమ్మ వారి చిరునవ్వులో కాపురం చేసిన శ్రీదేవి పాల సముద్రం చేరుకుంది. అవిడ అక్కగారు జ్యేష్ఠాదేవి ఈ ఆలయానికి వస్తూ తన వెంట బొమ్మజెముడు మొక్కలు, ఉమ్మెత్త కాయలు తెచ్చుకుంది.

మనుష్యులని నమ్ముకున్నందుకు స్వామి వారు అప్పుడప్పుడు సకుటుంబంగా పస్తులు ఉండటం కూడా జరిగింది.

వాన వేళలో దారి తప్పి వచ్చిన ప్రయాణీకుల మీద జాలి తలచి, పంచను తల దాచుకోనిస్తే, వాన వెలిసి వెలుగు వచ్చేసరికి స్వామి వారు, వారి దేవేరి నిరాభరణసుందరంగా ఉన్నారు.

ధర్మకర్తల గగ్గోలు విని గిట్టని వాళ్ళు "కంచే చేను మేసిం" దన్నారు. "ఇంటి దొంగలని ఈశ్వరుడు కూడా పట్టలే" రన్నారు.

అంతటితో ఆ ఆగడం పూర్తికాలేదు. తెల్లదొరలు రక్షక భటులని పిలిపించి, ఇల్లూ ఇల్లూ సోదా చేయించారు. మిగిలిన రవ్వంత పరువూ నడి వీధి పాలు చేశారు. కసి పూర్తిగా చల్లారాక ఈ అభాగ్యులని పంక్తి బాహ్యులని చేశారు.

ఆలయానికి, పెద్దమ్మవారికి తోడుగా శని రాహువులు వచ్చారు. లక్షలు విలువ చేసే సరుకులతో వ్యాపారానికి వచ్చిన ధర్మకర్త వడవ సముద్రం పాలైంది.

తరతరాలుగా పూజారితోపాటే పెరిగిన పువ్వుల సాహెబ్ సంపెంగ పొద దగ్గర నాగుపాము కాటు తిని కైవల్యం పొందాడు.

సాహసకత్తెలతో సముద్రస్నానానికి వెళ్ళిన పూజారి కూతురు అలలలో చిక్కుకుని అదృశ్యమైంది.

అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నవారిని రక్షిస్తూ, తానుమాత్రం నిలువునా కాలిపోయాడు ధర్మకర్త ఏకైక పుత్రుడు.

కథ విన్న వాళ్ళంతా కన్నీరు కార్చలేదు. అయ్యో, పాపం అని జాలి తలచలేదు.

సాహెబ్ సమాధి దగ్గర సాంబ్రాణి వెలిగిస్తూ, పూజారి లక్ష్మయ్యతో రామయ్యగారు అన్నారు.

"ధ్వజస్తంభం పడ్డానికి సిద్ధం. మెట్లు విగ్రహాలాయి. ఇంక గంటలు మోగటమే తరువాయి."

"ఆ తరువాత?" అంటూ లక్ష్మయ్య అడిగాడు. "స్వామి ఉంటే అంతా మనకే. మనమూ ఉండం, మన రాముడూ ఉండడు."

"అపచారం! అపచారం!" అని లక్ష్మయ్య అన్నాడు.

ఉరుములు మెరుపులు ఎక్కువైనాయి. హోరు గాలి భయంకరంగా గర్జిస్తూంది. గర్భ గుడిలో దీపం మిణుకు మిణుకు మంటూంది. ఉరుముకున్నా గట్టిగా కేక పెట్టాడు లక్ష్మయ్య.

"అన్నా! మా రామయ్య వెళ్ళిపోతున్నాడు."

ఆ కేకకు బదులు వినిపించింది.

'వస్తున్నారా, లక్ష్మయ్యా, వస్తున్నా!'

అంతే!

పెద్ద మెరుపులా ఒక్కసారి మెరిసిపోయాయి. మరుక్షణంలో నాలుగు దిక్కులా నాలుగు పిడుగులు పడినాయి. వంద సంవత్సరాలుగా పేరు లేని ప్రళయం కెరటం లాటి ప్రవాహంగా ఊరి మీద విరుచుకుని పడింది.

అనేక ఆత్మలకు మోక్షం కలిగింది.

ప్రొద్దు తిరగగానే పరుపఖ్యాతి పొందిన ప్రకృతి ప్రశాంతం పొందింది. ఎటు చూసినా శ్మశానమంత నిశ్శబ్దం ఆవరించింది. జీవించిన వారి కోసం మరణించిన వారికి వినిపించింది.

"కరుణించవయ్యా, కోదండరామా! కాపాడవయ్యా, రఘురామా!" అంటూ భక్తులు వచ్చేసరికి దశరథపుత్రుడూ లేడు; జనకరాజపుత్రీ లేదు.

గర్భగుడిలో లక్ష్మయ్యా, పడిపోయిన ధ్వజస్తంభం క్రింద రామయ్యా అమరులైనారు.

కూలిపోయిన కోవెల రాలిపోయిన జీవులకు సమాధి అయింది. ★

